# బిచ్చగాడు

## సింహప్రసాద్

రాత్రి పదిగంటల ప్రాంతం.

చీకటంతా మేసి వూరు నిద్రపోతోంది. మేయడానికి అదీ లేక కాబోలు అక్కడక్కడా కొందరు మేలుకునే వున్నారు. కళ్ళల్లో ఆశాదీపాలు వెలిగించుకుని దేవుళ్ళాడుతూనే వున్నారు.

గర్వంగా కూతవేస్తూ వచ్చి స్టేషన్లో ఆగి అలుపు తీర్చుకొంటోంది గోదావరి ఎక్స్‌ప్రెస్.

ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంట్లోంచి దిగారు శ్రీనివాసరావుగారు. ఆయన వెనుక సూట్‌కేస్‌ని అతిభద్రంగా పట్టుకుని దిగాడు రైల్వేకూలీ.

స్టైల్‌గా నిలబడి త్రిబుల్‌ఫైవ్ సిగరెట్టు వెలిగించుకుని ఒక్క దమ్ము లాగి వదుల్తూ ఠీవిగా చుట్టూ చూశారు.

రాత్రివేళ కావడం వల్ల స్టేషన్లో జనం ఆట్టే లేరు. రైలు దిగిన కొద్దిమందీ పెట్టేబేడా పట్టుకుని గబగబా వెళ్లిపోతున్నారు. ఆలస్యం చేస్తే నడిచే వెళ్ళాల్సొస్తుందని వారి భయం.

తనో వున్నతాధికారియని అక్కడివాళ్ళకి తెలీనందుకు కించిత్తు నిరుత్సాహపడ్డారు శ్రీనివాసరావుగారు. తనొస్తున్నట్టు కాకితో కబురంపితే చాలు ఈ పాటికి ఘనమైన స్వాగతం లభించేది. కాని ... ప్చ్... చెప్పిరావడానికి వీల్లేని పరిస్థితైపోయింది..

"ఇంకా ఇక్కడే వున్నావేం? వెళ్ళు. ఏ టాక్సీనో పిలు" తన నౌకరుతో అన్నట్టుగానే అన్నారాయన.

'ఈయనకీ వూరు కొత్త కాబోలు' అనుకొంటూ స్టేషన్ బయటికెళ్ళి చూశాడు కూలీ. టాక్సీలు కాదు కదా ఆటోలు కూడా లేవు. రిక్షాలైనా ఒకటో రెండో వున్నాయి. కాస్సేపుంటే అవీ దొరకవు. అప్పుడిహ దొరగారి పని రెండుకాళ్ళ బండెక్కడమే అని నవ్వుకుంటూ రిక్షాని పిలిచి సూట్‌కేస్‌నందులో పెట్టొచ్చాడు.

"టాక్సీల్లేవు సార్. అలాటివీ సమయంలో దొరకవండి. రిక్షా మాట్లాడేనండి" వినయంగా అన్నాడు. అయినా శ్రీనివాసరావుగారికి కోపం వచ్చింది.

"రిక్షా మాట్లాడేవా? నేనెవడ్ననుకుంటున్నావురా?..." ఇంకా ఏదేదో అని ఎగిరిపడబోయే తనిప్పుడున్నది తన వూళ్ళోని తన ఆఫీసులో కాదనీ తనెదుట వున్నది తన క్రింద పనిచేసే చప్రాసీ అసలే కాదనీ గుర్తొచ్చి ఆపైన అనాలనుకున్న మాటల్ని మింగేశారు.

"అదైనా ఒక్కటే వుందండి" అనేశాడు కూలీ.

ఆ మాటల్లో ఇందాకటి వినయం కనపడకపోవడమే గాక కాస్తంత నిర్లక్ష్యం కూడా ధ్వనించి ఖంగుతిన్నారు.

"వూ..వూ... — డర్టీ రోగ్స్ డర్టీ ప్లేస్..." అని ధుమధుమలాడుతూ వెళ్ళి రిక్షాలో కూలబడ్డారు.

రిక్షా కుయ్‌మంది.

వస్తోన్న నవ్వుని బలవంతాన నిగ్రహించుకుని చేతులు నలుపుకుంటూ నిలబడ్డాడు కూలీ.

రూపాయి నోటు తీసి నిర్లక్ష్యంగా ఇచ్చి "పోనియ్‌వోయ్. ఈ వూళ్ళో కెల్ల ఫస్ట్‌క్లాసైన హోటల్‌కి తీసుకుపో" అని ఆర్డర్ జారీ చేశారు శ్రీనివాసరావుగారు.

"అయ్. అలాగేనండి. సిటికెలో బెమ్మాండమైన లాడ్జింగుకి తీసుకుపోతానండి" అంటూ రిక్షా ఎక్కాడు రిక్షావాడు.

స్టేషన్ దాటి స్టేషన్ పేట అని పిలవబడే మురికిపేట మధ్యలోంచి రిక్షావెళ్తోంటే ఒక గుమ్మంలో నిలబడ్డ ఒకమ్మాయి తప్పట్లు కొట్టింది.

యమాశ్చర్యంగా చూశారు శ్రీనివాసరావుగారు.

రమ్మంటూ సైగ చేసిందామె.

రిక్షా ముందుకెళ్తోంటే అటే విసుగ్గా చూస్తూండిపోయారాయన.

సైగ చేసి చేసి వూరుకుండిపోయిందామె.

ఇంతలో ఇంకో ఆమె వీధి లైటు క్రీనీడలోంచొచ్చి నవ్వింది.

మొఖం చిట్లించారాయన.

ఆయన కళ్ళల్లోని చిరాకు చూసి ఒక్కడుగు వెనక్కేసి నిట్టూర్చిందామె.

మరి పదడుగులు ముందుకెళ్ళిందో లేదో ఇద్దరమ్మాయిలు గబుక్కున రిక్షాకి అడ్డొచ్చారు.

"రండి దొరబాబుగారూ" అంటూ పైట తీసి వేసుకుంటూ వోరగా చూస్తూ మత్తుగా నవ్విందో అమ్మాయి.

"లాడ్జింగ్‌కి రమ్మన్నారా సార్" అందింకో అమ్మాయి హొయలు చూపిస్తూ ఆయన మీద కొరగబోతూ.

"ఛీ ఛీ — వాటీజ్ దిస్ నాన్సెన్స్. గెటవుట్ యూ బ్లడీ బిచెస్" గజ్జి కుక్కని కసిరినట్టు కసిరేరాయన.

"అంత కోపమైతే ఎలా బాబుగారూ" అంది ఇద్దర్లోకీ కాస్త చిన్నగా అగుపిస్తోన్న అమ్మాయి బతిమాలుతోన్న ధోరణిలో.

"ఫోండే లంజల్లారా. అయ్యగారలాటోరు కాదు" రిక్షావాడన్నాడు.

అతడి మాటల్ని పట్టించుకోకుండా "రిక్షా ఎక్కనా సార్" అంది ఆయన మీది కెళ్ళిన అమ్మాయి జారిపోయిన పైటని సవరించుకునే ప్రయత్నం చెయ్యకుండా.

తన కత్యంత సమీపంగా వచ్చి ఎగిసెగిసిపడుతోన్న ఆమె వక్షం వంక రెండు క్షణాల పాటు ఆశగా చూశారో లేదో అంతలోనే తనున్నది నడిరోడ్డు మీదనీ వాళ్ళు బజారుసరుకనీ గుర్తు రాగా "గెటవుట్ యూ రాస్కెల్స్ బ్లడీ వుమన్" అని అరిచేశారు — కాదు కరిచేశారు గట్టిగా.

వాళ్ళదిరిపోయి రిక్షాకి కాస్త ఎడంగా జరిగి "సార్... అన్నారు అర్థింపుగా చూస్తూ.

"అందరూ పేసెంజెర్లే అనుకుంటే ఎలాగే. ఎళ్ళండెళ్ళండి. ఎవరెలాటోళ్ళో తెలుసుకుని మసలండి మరి"

"పోనివ్వోయ్. వాళ్ళలా మీదపడి న్యూసెన్స్ క్రియేట్ చేస్తోంటే సినిమా చూస్తున్నట్టు చూస్తున్నావేమిటీ. చాచి లెంపకాయ కొట్టొద్దూ?" తన క్రింది వుద్యోగిని ఎక్స్‌ప్లనేషన్ అడిగినట్లడిగారు.

రిక్షావాడు మాట్లాడలేదు. మౌనంగా తొక్కుతున్నాడు.

జవాబు రాకపోయేసరికి వుడికిపోయారు శ్రీనివాసరావుగారు.

"ఛా ఛా — మరీ ఇంత దారుణమా ఎంత కలికాలమైతే మాత్రం. ఆడది పబ్లిగ్గా రోడ్డు మీది కొచ్చి చెయ్యి పట్టుకుని లాగుతుందా? డర్టీ రోగ్స్ బ్లడీ బిచెస్. ఇంత ఛండాలంగా ప్రవర్తిస్తూ నానా న్యూసెన్సూ చేసి పారేస్తుంటే పోలీసులు మందు కొట్టి నిద్రపోతున్నారా? ఛీ — వెధవ్వూరు వెధవ్వూరంట" ధుమ ధుమలాడారాయన.

"ఈ మద్దెన ఈళ్ళు మరీ బరితెగించిపోయారండి" రిక్షావాడన్నాడు.

"తెగిస్తారు తెగిస్తారు. చీడపురుగుల్లాంటి వీళ్ళకి జరిమానాలూ జైలు శిక్షలూ లాభంలేదు. దయా దాక్షిణ్యం లేకుండా కాల్చిపారెయ్యాలంతే. అప్పుడు గాని మిగిలిన వాళ్ళకి బుద్ధి రాదు. దేశం బాగుపడదు" అక్కసుగా అన్నారు.

"ఆళ్ళేం సేస్తారు బాబయ్యా. ఆకలలాంటిదాయే?" రిక్షావాడు గొణిగాడు.

**మరి మాట్లాడలేక పోయాడు రిక్షావాడు. గుండెల్లోంచేదో ఆవేదన తన్నుకురావాలని చేస్తోన్న ప్రయత్నాన్ని బలవంతాన అణిచేశాడతడు— నరనరం లోని శక్తిని కూడదీసుకుని రిక్షా తొక్కుతోన్న తనకి రిక్షాలో.....**

మర్నాడు పదిగంటలకి పది నిముషాల ముందే ఆఫీసుకెళ్ళి కూర్చున్నారు శ్రీనివాసరావుగారు.

రోజూలానే అరగంట ఆలస్యంగా వచ్చిన ఆఫీసర్ ధనరాజ్ ఆఫీసు వాతావరణంలో వచ్చిన మార్పు చూసి యమాశ్చర్య బోతూ తన రూమ్‌లో అడుగుబెట్టాడు.

లోపలున్న శ్రీనివాసరావుగార్ని చూసి పెద్ద పులిని


"సారీ సర్..."

"ఆఫీసు పాత జీపు తక్కువకి అమ్మినట్టు ఫిర్యాదులందాయి" మెల్లగా ఓ అస్త్రం వదిలారు శ్రీనివాసరావుగారు.

"అబ్బే – వేలం వేస్తున్నట్టు అన్ని పత్రికల్లోనూ ప్రచురించేం సార్. పేపర్ కటింగ్స్ కూడా వున్నాయండి..." ముచ్చెమటలు ధారలు కడుతోంటే జవాబిచ్చాడు.

"అవీ చూస్తాను. డమ్మీ బేరగాళ్ళని తీసుకొచ్చి నాటకమాడావని ప్రభుత్వం దృష్టికొచ్చింది. వెంటనే ఎంక్వైరీ చెయ్యమంటే వచ్చాను"

"మీకు తెలీందేవుంద్సార్ ఎవరో కిట్టనివాళ్ళు..." నీళ్ళు నమిలాడు.



"ఆకలైతే మాత్రం జనం మీద పడి జబర్దస్తీ చేస్తే ఎలాగా? కష్టపడి పని చేసుకోవాలి కడుపునిండా తినాలి. అంతేగాని సిగ్గూ ఎగ్గూ మానం అభిమానం లేకుండా ప్రవర్తించడం ఎంత సిగ్గుచేటు! శ్రమ పడకుండా వూరికే సంపాదించెయ్యాలనుకోవడం ఎంత దారుణం? అనలిలాటి వాళ్ళెక్కువైనందునే దేశం ఇలా తగులడుతోంది. నాకే గనుక అధికారం వుంటేనా వీళ్ళందర్నీ పిట్టల్ని కాల్చినట్టు కాల్చేసేవాడ్ని!"

మరి మాట్లాడలేకపోయాడు రిక్షావాడు. గుండెల్లోంచేదో ఆవేదన తన్నుకురావాలని చేస్తోన్న ప్రయత్నాన్ని బలవంతాన అణిచేశాడతడు – నరనరంలోని శక్తినీ కూడదీసుకుని రిక్షా తొక్కుతోన్న తనకీ రిక్షాలో మెత్తని సీటు మీద రాజఠీవితో కూర్చున్న ఆయనకీ మధ్యనున్న అంతరాన్ని గుర్తు చేసుకుని!

ఆ వూరికెల్లా ఖరీదైన లాడ్జిలో రూమ్ తీసుకుని ప్రవేశించారు శ్రీనివాసరావుగారు.

క్రొత్త సబ్బు సగం అరగదీసి స్నానం చేశాక గాని హాయిగా ఫీలవలేకపోయారాయన. అంతవరకూ ఆయన మనస్సూ శరీరం కూడా ఏదో మకిలి పట్టినట్టుగానే వున్నాయి!

చూసినట్టు బెదిరాడాయన. ఆయనేదేదో చేసేస్తాడని కాదు ఆశపోతై తనని పీక్కు తినేస్తాడనాయన భయం.

"గుడ్ మాణింగ్ సర్. కొంచెం లేటయ్యింది. ఇంట్లో... ఏం లేద్సార్ చిన్న ఫామిలీ ఫంక్షన్... అందుకనీ..."

పంక్చువాలిటీ గురించి మీకు నేను గుర్తు చెయ్యాల్సి వచ్చినందుకు సిగ్గుగా వుంది"

అసలేం జరిగిందంటేన్సార్..."

ఆయన మాటల్ని కట్ చేస్తూ అన్నారు "ఐ డోంట్ వాంట్ యువర్ బ్లడీ ఎక్స్‌ప్లనేషన్స్. మీ రానందున ఎన్ని ఫైల్స్ ఆగిపోయాయో ఎందరు ప్రజలు ఇబ్బంది పడుతున్నారో ఒకసారి ఆలోచించండి. మన మిక్కడున్నది ప్రజలకి సేవ చెయ్యడానికిగ్గానీ ఇబ్బందులకి గురిచెయ్యడానిక్కాదు...."

"అవున్సార్..." ముఖానికి నవ్వు అతికించుకుని కూల్‌డ్రింక్స్ తెమ్మని ప్యూన్‌ని తరిమాడు ధనరాజ్.

"నో నో... దిసీజ్ వెరీ బేడ్ మిస్టర్ ధనరాజ్. మీరే ఫంక్చువాలిటీ పాటించకపోతే ఇక ఆఫీసులో డిసిప్లిన్ ఏముంటుంది?"




ఇంతలో ప్యూన్ కూల్‌డ్రింక్స్ తేవడంతో వాటి మూతలు తీయించి స్ట్రా వేసి ఒకటాయన కిస్తూ "తర్వాత మాట్లాడుకుందాం. ముందిది తీసుకోండ్సార్" అన్నాడు మర్మగర్భంగా.

"వూ" అంటూ సీసా అందుకుని ఆఫీసర్ టేబుల్ మీదున్న ఫైల్స్ తిరగేస్తూ "మీ దగ్గరకొచ్చిన ఫైల్స్

చాలా రోజులు పెండింగు వుంటున్నాయే. ఇటీజ్ టూ బేడ్...'' అన్నారు ముఖం చిట్లిస్తూ.

''క్విక్‌డెసిషన్స్ తీసుకోంటున్నాన్సార్. కొన్ని రిఫరెన్సెస్ కావాల్సొచ్చి కొన్ని ఫైల్స్ ఆగుతున్నాయి తప్ప మిగతావన్నీ వెంట వెంటనే...''

''మీరీ ఫైలో సారి చూసి ఆ మాటంటే బావుంటు ంది''

ఆయన తీ[్ర]వంగా చూసేసరికి ధనరాజ్ మొహం వెలవెలబోయింది.

''కమీషన్ తీసుకుని టెండర్స్ యాక్సెప్ట్ చేస్తున్నట్టు సాక్ష్యాధారాలున్నాయి. అవి రేపు చూస్తాను ఫైల్స్ రెడీ చేయించండి''

''అలాగే సార్'' చలి జ్వరం వచ్చినట్టు వణికిపోతూ అన్నాడు.

''సెక్షన్స్ చూడాలి పదండి''

అన్ని సెక్షన్స్‌కీ వెళ్ళి అన్నీ తణిఖీ చేశారు. అందర్నీ ప్రశ్నించి వుక్కిరి బిక్కిరి చేశారు. అందరూ శ్రీనివాసరావు గార్ని యముడనెందుకంటారో అర్థమవ్వసాగింది వాళ్ళకి.

''ఆఫీస్‌కి వైట్‌వాష్ చేయించండి. ఎక్కడబడితే అక్కడ ఆ చెత్తేమిటి? మెయిన్‌టెనెన్స్ ఏ మాత్రం బావో లేదు మిస్టర్ ధనరాజ్. యూ మస్ట్ లుక్ ఆఫ్టర్ ఆల్ దీజ్ థింగ్స్. ప్రభుత్వాఫీసు పాడుబడిన కొంపలా వుంటే పబ్లిక్‌లో ఏం ఇమేజుంటుంది''

''అలాగలాగే సార్''

''నేను లాడ్జికి వెళ్ళాలి జీపు సిద్దం చేయించండి''

''నేనూ వస్తాన్సార్''

''ఇది ఆఫీస్ టైమ్ మిస్టర్ ధనరాజ్. ఆఫీసు టైముని స్వంతానికి వాడుకోవటాన్ని నేను ఆమో దించను'' కొన్ని ముఖ్యమైన ఫైల్స్ తీసుకుని లేస్తూ అన్నారు శ్రీనివాసరావుగారు.

వెర్రినవ్వు నవ్వి ఆయన్ని జీపు మీద పంపించాడు ధనరాజ్. కదిపితే కరిచేట్టున్న గురుడ్నెలా ప్రసన్నం చేసుకోవాలో అతడికి బొత్తిగా బోధపడటం లేదు!

సాయంత్రం అయిదయ్యింది.

ముఖం కడుక్కుని ఫ్రెష్‌గా కూర్చున్నారు శ్రీనివాసరావుగారు సిగరెట్టు కాలుస్తూ.

ఇంకాస్సేపట్లో ధనరాజ్ వస్తాడని తెలుసు. అతడి రాకకోసం ఎదురు చూస్తోంటే రెండ్రోజుల క్రితం జరిగిన సంభాషణ గుర్తొంచిందాయనకి.

తను గెడ్డం గీసుకోంటోంటే ''డాడీ — ఈ మధ్యకేంపు కెళ్ళరా'' అనడిగాడు గోపి.

''ఏం రా'' అద్దం మీంచి దృష్టి మరల్చకుండానే అడిగారు.

''ఏం లేదు కొత్తగా వచ్చిన హెచ్‌యమ్టీ క్వార్జ్ వాచీలు చాలా బావున్నాయి...''

''నా చెవులకి పెద్ద ముత్యంతో చేసిన దుద్దులు కావాలి డాడీ. అవెంతో సింపుల్‌గా అందంగా వుంటున్నాయంటే నమ్ము. అలాటి దుద్దులు పెట్టుక్కోవడమే ఇప్పటి ఫాషన్'' శుభ అంది తల దువ్వుకుంటూ వచ్చి.

''అలాగా'' అని వూరుకున్నారు.

''మీరీసారి కేంపు కెళ్ళి చానాళ్ళయ్యిందండీ. ఇంతాలస్యం ఎప్పుడూ చెయ్యలేదు'' అని భార్య అంటోంటే మధ్యలో అందుకుని ''వుపోద్ఘాతం ఎందుకులే అసలు సంగతి చెప్పు'' అన్నారు.

''నాకేం కోరికల్లేవండీ. పిల్లల ముచ్చట్లు తీరిస్తే అంతే చాలు. అన్నట్టు ఈ సారెళ్ళినప్పుడు మంచి టేప్ రికార్డర్ తెస్తానూ మనది సరిగ్గా పని చెయ్యంటలేదు కదా అన్నారు. మర్చిపోయారేమోనని గుర్తు చేస్తున్నానంతే''

''అలాగేలే'' అంటూ నవ్వేశారు.

కేంప్ అనబడే దండయాత్ర కెళ్ళడం తప్పనిసరని తేలిపోయింది గనుక వెంటనే ఆఫీసుకెళ్ళి ఈ మధ్య వచ్చిన ఫిర్యాదులు తిరగేశారు. ధనరాజ్ మీద రెండు ఆరోపణలుండటంతో వాటి దర్యాప్తు కెళ్తున్నట్టు నోట్ రాసి బయల్దేరి వచ్చేశారు.

అదంతా గుర్తు రాగా చిన్నగా నవ్వుకున్నారు శ్రీనివాసరావుగారు.

ఎవరో తలుపు తట్టారు.

ఆ ఎవరో తెలుసు గనుక ''కమిన్ మిస్టర్...'' అన్నారు.

ధనరాజ్ వచ్చి విష్ చేశాడు.

''బీసీటెడ్. ఏవిటి విశేషాలు!'' నవ్వుతూ ఆహ్వానించారు శ్రీనివాసరావుగారు.

అతడు విస్మయంగా చూస్తూండటం గమనించి మనమిప్పుడు ఆఫీసులో లేం. నేన్నీపై అధికారినని మర్చిపో. జస్ట్ వుయార్ కొలీగ్స్ దట్సాల్'' అన్నారు.

''థాంక్యూసార్. ఎవరో కిట్టని వాళ్ళు నామీదేవో ఆరోపణలు చేశారుగాని నిజానికి నేను రూల్స్‌కి వ్యతిరేకంగా ప్రవర్తించ లేద్సార్..''

మందహాసం చేశారాయన

ఇబ్బందిగా కదిలాడు ధనరాజ్

''నమ్మదగ్గ ఆధారాలూ సాక్ష్యాలూ లేనిదేనేనిలా ఎంక్వయిరీ కొస్తాననెలా అనుకుంటున్నావ్! అవన్నీ కట్టుకథలే అని ఋజువు చేసుకోగలనంటే నాకేం అభ్యంతరం లేదు''

''సార్...'' దొరికి పోయినట్టు చూశాడతడు.

దొరక్క ఎక్కడికి పోతావన్నట్టు చూశారు శ్రీనివాసరావుగారు.

''ఆ అన్నట్టు ఈ సారి నా టేప్ రికార్డర్ తెచ్చుకోలేదు ధనరాజ్. రిపెయిర్ వస్తేనూ మూలన పడేశాం. ఒక్కడ్నీ గడపాలంటే మహాబోరుగా వుంది. మంచిదేమైనా వుంటే చూడవోయ్...''

''ఇప్పుడే షాపుకెళ్ళి తీసుకొస్తాన్సార్... మీకు తెలిందే వుంద్సార్. పిల్లలుగలవాడ్ని ఏదో కొంచెం కక్కుర్తి పడ్డాను. మీరే రక్షించాలి...'' ఆయన కోరిక బయట పెట్టేసరికి రెట్టించిన ధైర్యంతో అన్నాడు ధనరాజ్

''పైకి రావల్సిన వాడివి. అలా చెయ్యటం ఏంబావోలేదోయ్ ఇప్పుడవన్నీ నిజమేనని నేన్నీమీద రిపోర్టు రాస్తే నీ భవిష్యత్తు కెంత దెబ్బో తెలుసా!''

''తప్పయిపోయిందిసార్. మీరేసేవ్ చెయ్యాలి...''

''ఏవో చిన్న విషయాలైతే ఫరవాలేదనుకో కానీ... చూద్దాం. అన్నట్టు ధనరాజ్ నీకు తెలిసిన కంసాలి ఎవరైనా వున్నార్టోయ్!''



**ఇల్లు**

''అరెరె, మీకు అద్దెకు ఇల్లు కావాలా! ఒక్కనెల ముందు చెప్తే బావుండేది కదా మాంచి ఇల్లు అద్దెకిప్పిచ్చేవాణ్ణి'' అన్నాడు పరమేశం.

''అరె. ఇప్పుడా ఇల్లు అద్దెకు ఇచ్చేశారా!'' బాధపడుతూ అన్నాడు పరంధామం.

''లేదుగాని. మొన్నటి వర్షాలకది కూలిపోయింది'' చెప్పాడు పరమేశం.

—కె. సుజాత (భువనగిరి)

**భయం**



"వున్నార్సార్" గుండెలు గోల చేస్తోంటే జవాబిచ్చాడు.

"ఏం లేదోయ్. ఇప్పుడు ఒకే పెద్దముత్యంతో దుద్దుల్లాటివేవో చేస్తున్నార్ట. మా అమ్మాయి ముచ్చటపడుతోందిలే. అవి చేయించాలి. ఎంతవుతుందో కనుక్కోడబ్బిచ్చేస్తాను.

డబ్బుదేం వుంద్సార్ ఇప్పుడే వెళ్ళి మాట్లాడి రేపటికి రెడీ చేయిస్తానండి. మరి మీరు లేస్తే డిన్నర్‌కి వెళ్ళొచ్చు. ఇప్పటికే చాలా ఆలస్యమయింది. ఇంకా టైమిస్తే తనని నిలువునా తినేస్తాడని భయపడ్తూ అన్నాడు ధనరాజ్.

"ఒన్ మినిట్..." అంటూ లేచి డ్రెస్ వేసుకుని తయారయ్యారు శ్రీనివాసరావుగారు.

అదే హోటల్లోని ఏసీ రూమ్‌లో స్పెషల్ మీల్స్ చేస్తున్నారిద్దరూ వారిక్కొంచెం దూరంలో ఓ యువజంట నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటూ భోంచేస్తున్నారు. ఆ అమ్మాయి కాస్త మోడ్రన్‌గా డ్రెస్‌చేసుకునుందేమో ఆ డిమ్ కాంతిలో చాలా ఆకర్షణీయంగా కన్పిస్తోంది.

శ్రీనివాసరావుగారి దృష్టంతా ఆమె మీదే వుంది. ఆ సంగతి ధనరాజ్ గ్రహించాడు. అంతేకాదు. ఆయన కళ్ళలోని ఆకలిని కూడా చూశాడు. తను చూసిన సంగతి ఆయనకి తెలీకుండా జాగ్రత్తపడి భోజనమయ్యాక "గాజులు ఏర్పాటు చేస్తాన్సార్" అడిగాడు మెల్లగా

ఒక్కక్షణం ఏదో సీరియస్‌గా ఆలోచించినట్టు మొఖం పెట్టి "అఫ్‌కోర్స్ కాని ప్రొఫెషనల్స్ అంటే నా కసహ్యం" అన్నారాయన

"అబ్బే—కాలేజీ అమ్మాయినే..."

"మీ ఇష్టం"

"ఒక్క అరగంటలో ఏర్పాటుచేస్తాన్సార్ పిల్లా కాయా కూడా"

"చాలా చురుకైన వాడివోయ్" అని గట్టిగా నవ్వేశారు శ్రీనివాసరావుగారు.

ఆ మరుసటి రోజున వుదయమే వచ్చి ఆయన్ని విష్ చేశాడు ధనరాజ్. అతను వద్దన్నా వినకుండా కాఫీ తెప్పించారు శ్రీనివాసరావుగారు.

"ఇంకేవిటోయ్ విశేషాలు" అన్నారు సిగరెట్టు ఆఫర్ చేసి.

"మామూలేసార్. టేప్‌రికార్డర్ బాగాపనిచేస్తోందికదండీ" నిన్న రాత్రి కోరికతో మండినకళ్ళిప్పుడు ఆనందంగా మెరుస్తూండటం చూసి పరమానంద భరితుడై అడిగాడు ధనరాజ్. గండం గడిచిందనే భావించసాగాడతడు.

"దటీజ్ ఆల్‌రైట్. నిన్న ఇంకోసంగతి చెప్పడం మర్చిపోయాను మిస్టర్‌ధనరాజ్"

"ఏవిట్సార్" ఆందోళనగానే అడిగాడు.

"హెచ్‌యమ్టీ క్వార్ట్జ్ వాచీలు దొరుకుతున్నాయా ఇక్కడ! దొరికితే ఒక్కటి తెచ్చిపెట్టవోయ్ డబ్బిస్తాను, ఎన్నిసార్లడిగినా అక్కడ స్టాక్‌లేదనే అంటున్నారోయ్"

"అలాగే సార్. ఇక్కడి డీలర్ నాకు తెలుసులెండి. మంచి పీస్ తీసుకుంటానండి. మరి వస్తాన్సార్ కొంచెం అర్జంటు పనుంది...."

"ఒకే, కేరీ ఆన్...

ధనరాజ్ వెళ్ళిపోయాడు

శ్రీనివాసరావుగారు కులాసాగా నవ్వుకున్నారు.

సరిగ్గా పదిగంటలకి ఆఫీసుకెళ్ళారు శ్రీనివాసరావుగారు. అప్పటికే వుద్యోగులంతా వచ్చేశారు. ఆఫీసుపరిసరాలు కూడా శుభ్రంగా వుంచబడ్డాయి.

ఆయన దగ్గర్నుంచి ప్రశంస వస్తుందనెంతో ఆశించిన ధనరాజ్ ఆయన తలపంకించి వూరుకోవడంతో బుర్రగోక్కోక తప్పిందికాదు

శ్రీనివాసరావు గారు సీరియస్‌గా ఫైల్సన్నీ తిరగేసి నానా హడావిడీ చెయ్యసాగారు.

ఆయన ప్రవర్తనకి గుండెల్లో రైళ్ళు పరుగెత్తసాగాయ్ ధనరాజ్‌కి. గురుడి ఆకలింకా చల్లారలేదా అని పదే పదే ప్రశ్నించుకోసాగాడు.

"మిస్టర్ ధనరాజ్. రాత్రి ట్రెయిన్‌కి రిజర్వ్ చేయించు"

"యస్సర్" ఇంత త్వరగా ఆయన వదుల్తాడని వూహించని ధనరాజ్ అన్నాడు విస్ఫారిత మొహంతో.

"నువ్వేం వర్రీకాకు,. అవన్నీ నేను సరిచేస్తానుగా" అతడి ఆందోళనని గ్రహించినట్టుగా అన్నారాయన.

"థాంక్యూసర్ థాంక్యు వెరీమచ్" సంతోషంతో వుక్కిరిబిక్కిరియ్యాడు.

ఇక ముందు మాత్రం ఇలాంటి రిమార్కులు రానివ్వకు. అండర్‌స్టాండ్!"

"యస్సర్"

"దెన్ ఒకే"

ఆ రాత్రి కూడా తృప్తిగా భోంచేసి కిళ్ళీ బిగించి సిగరెట్టు కాలుస్తూ కాస్సేపు విశ్రాంతి తీసుకున్నారు శ్రీనివాసరావుగారు. ధనరాజ్ వెళ్ళి లాడ్జి బిల్లు చెల్లించివచ్చాడు.

ఇద్దరూ ఆఫీసు జీపులో బయల్దేరారు స్టేషన్‌కి.

కొత్త టేపు రికార్డరూ, వాచీ, దుద్దులూ వున్న సూట్‌కేస్ వంక శ్రీనివాసరావుగారు విందు భోజనం చేసొచ్చిన వాళ్ళా చూస్తోంటే "గురుడి నైవేద్యానికి దగ్గర దగ్గర అయిదువేలు వదిలాయ్. వడ్డీతోసహా దాన్ని అర్జంటుగా రాబట్టడమెలా!" అని ఆలోచిస్తున్నాడు ధనరాజ్

జీపు స్టేషన్ పేటలోంచెళ్తోంటే ఒకరిద్దరమ్మాయిలు గబుక్కున రోడ్డు మీదకొచ్చి జీపును చూసి నిరుత్సాహంగా నీడల చాటున కెళ్ళిపోయారు.

కాస్త ముందుకెళ్ళే సరికి మొన్న రాత్రి రిక్షాకడ్డొచ్చి మీద పడ్డ అమ్మాయి కన్పించింది శ్రీనివాసరావుగారికి. ఆమె వక్షం గుర్తొచ్చి నరాలు వేడెక్కుతోంటే జీపునాపించి ఆమెని పిలిచారు.

"బొత్తిగా బజారు సరుకుసార్" ఆయనెందుకు పిలుస్తున్నాడో అర్థంగాక అన్నాడు ధనరాజ్

చిద్విలాసంగా నవ్వి "ఐ పిటీ దీజ్ బ్లడీ బిచెస్ కమ్ బెగ్గర్స్" అన్నారు.

బెదురు చూపులు చూస్తూ సమీపించిందామె

ఠీవిగా పర్సులోంచి అయిదు నోటు తీసి ఆమె కందిచ్చారు.

"వస్తురూపంలో నా దగ్గర అడుక్కుని మళ్ళీ నా ముందు బోడి గొప్పతో దానం చేస్తున్నావా వీరముష్టీ?' అనుకుంటూ ఆ అభిప్రాయం మొఖంలో కన్పించకుండా చూస్తున్నాడు ధనరాజ్

"ఎందుకు బాబుగారూ" సందేహిస్తునే అందుకుంటూ అందామె

"ఈ వెధవ బ్రతుకు బ్రతక్కుండా"

బాణం దెబ్బతిన్న పక్షి కూనలా చూసిందామె

కళ్ళల్లో గిర్రున తిరిగిన నీళ్ళు కన్పించకుండా జాగ్రత్త పడుతూ "దీంతో మా బ్రతుకు మారిపోద్దాండీ!" అనడిగింది నోటు చూపిస్తూ.

అమాయకంగా అడుగుతున్నట్లు మొఖం పెట్టినా, సూటిగా వాడిగా వచ్చాయి మాటలు.

బుస్సునపొంగిన కోపాన్ని దిగమింగుతూ "పోనీ రెండ్రోజులు సుష్టుగా తిను" అన్నారాయన విసుగ్గా అసహనంగా

"వద్దుబాబుగారూ ఆకల్తో నకనకలాడుతున్నా ఒళ్ళమ్ముకుని బతికేదాన్నయినా వూరికే తీసుకోలేను బాబయ్యా. నన్ను ముష్టి దాన్నిసెయ్యమాకండి" డబ్బిచ్చి చేతులు జోడించిందామె

ఆమె నీతి అతడి నీతిని బోనులో నిలబెట్టి ప్రశ్నిస్తోంటే తను రెండ్రోజుల క్రితం రోగ్స్ అని ఈసడించిన ఆ అణాకానీ బజారు వేశ్య ముందు తలొంచారు శ్రీనివాసరావుగారు — ఒక్కక్షణమే అయినా?

*

